మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :334 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 04-05-2025 పేజీలు :8 వెల : 3 రూ

## వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు..



%రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టించాలనే లక్ష్యంతోనే తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అయితే నిజమైన అర్హులకు మాత్రమే ఈ పథకం వర్తించాలని అధికారులను మంత్రి పొంగులేటి సూచించారు. ఇందులో ఎక్కడా తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజనీర్లదేనని మంత్రి అన్నారు. న్యాక్‌లో శిక్షణ పూర్తి చేసుకొని రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతి పొందిన వారికి ఆర్డర్ కాపీలు అందజేసి సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.న్యాక్‌లో శిక్షణ పూర్తి చేసుకున్న 390 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతలు పొందారు. ఈ సందర్భంగా న్యాక్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తెలంగాణ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. న్యాక్‌లో శిక్షణ పూర్తి చేసుకొని రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతల పొందిన వారికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్డర్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖలో పదోన్నతి పొందిన ఇంజనీర్లు గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. తప్పు జరిగిందని తెలిస్తే చర్యలు తీసుకుంటాం అన్నారు.

2లో

## ఆ ఉగ్రవాదుల్ని వదిలిపెట్టం



జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఉగ్రమూకల కాల్పుల్లో మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కోతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ' మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని రెండు దేశాలు నమ్ముతున్నాయి. టెర్రరిస్టులపై .. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు.

## రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటనతో తెలంగాణకు ఏం సాధించారు.. హరీష్‌రావు ప్రశ్నల వర్షం



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఇవాళ(శనివారం) ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటుందని హరీష్‌రావు మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా (నరేగా) పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు.

## ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయింది



మహబూబ్‌నగర్ సిటీ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఇవాళ(శనివారం) మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ

2లో

## మంత్రి సీతక్క మాస్ వార్నింగ్



మహబూబాబాద్: గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదలమని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఇవాళ(శనివారం) కొత్తగూడ మండలం బత్తులపల్లిలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినుత్న%శీ%గా అమలు చేస్తామని ప్రకటించారు. రామప్ప వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రపంచ దేశాల సుందరీమణులను ఆహ్వానిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## రేషన్ కార్డుదారులకు బిగ్ అప్‌డేట్



తెలంగాణలో పేదల ఇంట మే నెల రేషన్ పండుగను తీసుకొచ్చింది. కొత్తగా 11 లక్షల మందికి పైగా రేషన్ లబ్ధిదారులుగా గుర్తింపు లభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు రేషన్ పొందే వారి సంఖ్య 2.93 కోట్లకు చేరుకుంది. ఈసారి ప్రభుత్వం పరిశీలన చేసి అర్హులైన వారికి కొత్త కార్డులు జారీ చేసింది.తాజా గణాంకాల ప్రకారం 31,084 కుటుంబాలకు కొత్తగా రేషన్ కార్డులు మంజూరయ్యాయి. వీటి ద్వారా 93,584 మంది సభ్యులు లబ్ధిదారులుగా గుర్తింపు పొందారు. పాత కార్డుల్లో అదనంగా 10,12,199 మంది పేర్లు చేరాయి. ఈ మేరకు అధికారుల ద్వారా కార్డుల జారీ, సభ్యుల చేర్పు ప్రక్రియ పూర్తయింది.బియ్యం సరఫరాలో పెరుగుదల

రాష్ట్రంలో రేషన్ బియ్యం కోటా కూడా తగినట్లుగానే పెరిగింది. జనవరిలో 1.79 లక్షల టన్నులుగా ఉన్న బియ్యం కోటా, మే నెల నాటికి 1.86 లక్షల టన్నులకు చేరింది. కొత్త లబ్ధిదారుల అవసరాల కోసం అదనంగా 4,431 టన్నుల బియ్యాన్ని అధికారులు సరఫరా చేస్తున్నారు. పాత కార్డుల్లో కొత్త చేర్పులు %-% కొన్ని తొలగింపులు

జనవరి నుంచి మే మధ్యలో ప్రభుత్వం 19 లక్షలకు పైగా లబ్ధిదారులను కొత్తగా గుర్తించింది. అయితే సాంకేతిక కారణాల వల్ల 7 లక్షలకు పైగా పేర్లు తొలగించబడ్డాయి. తల్లిదండ్రుల కార్డుల్లో ఉన్నవాళ్లు వివాహం తర్వాత వేరుగా ఉండటంతో కార్డుల్లో మార్పులు జరిగాయి.

2లో

# వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు..

ఇక ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు విషయంలో అధికారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. నిజమైన నిరుపేదలు, లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలన్నారు. ఇళ్ల కేటాయింపుయ విషయంలో ఎక్కడా, ఎలాంటి తప్పు జరగకుండా చూసుకునే బాధ్యత ఇంజనీర్లదేనని ఆయన తెలిపారు. తప్పు జరిగిందని తెలిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు ఒక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎక్కడైనా తప్పు జరిగితే ఆ టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని మంత్రి సూచించారు.

## రేషన్ కార్డుదారులకు బిగ్ అప్‌డేట్

చివరికి నికరంగా 12 లక్షల మందికి కొత్తగా రేషన్ అందనుంది.
మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తుల తుది పరిశీలన
ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల్లో ఇంకా మూడు లక్షల దాకా పెండింగ్‌లో ఉన్నాయి. అధికారులు వాటిని దశలవారీగా పరిశీలిస్తున్నారు. భర్త, భార్య వేర్వేరు కార్డుల్లో ఉన్నవారికి ఒక్కటిగా చేయడం, కొత్తగా పిల్లలను చేర్చడం వంటి ప్రక్రియలు వేగంగా కొనసాగుతున్నాయి

## ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయింది

విమర్శించారు.మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమిటెషన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటుగా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

## పది ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల

**విద్యార్థులను సన్మానించిన కరెస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ**






**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం కేంద్రంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు కాముని సిద్ధార్థ, అంబటి అక్షయ మిగతా విద్యార్థులకు కూడా శాలువాతో సన్మానించిన కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధిస్తున్నారని తెలిపారు. ఐఐటి విద్యను అందిస్తూ కూడా పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించడం చాలా సంతోషకరమన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను అందించారని తెలిపారు. ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ కూడా మంచి మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థులను కోరిన కరెస్పాండెంట్ పాండు కృష్ణ ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూరి స్వప్న, ఉపాధ్యాయులు బృందం, తల్లిదండ్రులు, తదితరులు, పాల్గొన్నారు.

# శిల్పా లే ఔట్ ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలి : కమిషనర్ కర్ణన్

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శిల్పా లే ఔట్ ఫ్లైఓవర్ పనుల్లో వేగం పెంచాలని జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని మల్కం చెరువు, గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు చేపట్టిన రెండో దశ శిల్పా లే ఔట్ ఫ్లైఓవర్ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. హెచ్ సిటీ ప్రాజెక్ట్ ద్వారా ఖాజాగూడ చౌరస్తా వద్ద చేపట్టనున్న ఫ్లై ఓవర్ అండర్ పాస్ స్థలాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మల్కం చెరువు పరిసరాల్లో పర్యటించిన బల్దియా కమిషనర్ కు శానిటేషన్, కుక్కల బెడద పై వాకర్స్ ఫిర్యాదు చేశారు. వాకర్స్ కు ఇబ్బంది లేకుండా నిర్వాహకులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సుందరీకరించిన మల్కం చెరువులోకి మురుగు నీరు ఎక్కడి నుంచి వస్తుందని అధికారులను ప్రశ్నించారు.దుర్గం చెరువు నుండి, చుట్టుపక్కల ఇళ్లనుండి మురికి వస్తున్నట్లు అధికారులు కమిషనర్ కు వివరించారు. మురుగు నీరు చెరువులోకి రాకుండా చర్యలు తీసుకోవాలని బల్దియా కమిషనర్ కర్ణన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే శిల్పా లే



ఔట్ రెండో ఫేస్ ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన కమిషనర్.. ఫ్లైఓవర్ పనులను ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలని, ఇంకా ఎన్నాళ్లు చేస్తారని అసహనం వ్యక్తం చేశారు. భూసేకరణ పూర్తిచేస్తే సర్వీస్ రోడ్డు కూడా పూర్తవుతుందని ప్రాజెక్ట్ ఇంజనీర్లు కమిషనర్ కు తెలిపారు. భూసేకరణ ప్రక్రియ పూర్తికి వెంటనే చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కు సూచించారు. కమిషనర్ వెంట జోనల్ కమిషనర్ బి. హేమంత్ సహదేవ్ రావు, శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఎస్ ఈ బాలాజీ, ప్రాజెక్టు ఈఈ నమ్యనాయకి, డిఈఈ హరీష్, యుబిడీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**ఘట్కేసర్ మే 3 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, బీజేపీ ఘాట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, బీజేపీ రూరల్ ఘాట్కేసర్ మండలం అధ్యక్షులు బస్వరాజ్ గౌడ్ అధ్యక్షతన అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ మంత్రి మండలి స్వతంత్ర భారత దేశంలో మొట్ట మొదటి సారి సామజిక న్యాయం కొరకు చారిత్రాతకంగా తీసుకున్న జన గణన తో పాటు కుల గణన ప్రక్రియ నిర్ణయాన్ని హర్షిస్తూ, మోడీ కి ధన్యవాదాల తెలిపారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు





బుద్ధి శ్రీనివాస్, ఓబీసీ మొర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్మిడి శోభ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అచ్చిని నరసింహ గారు, ఓబీసీ మొర్చ జిల్లా అధ్యక్షులు మహేందర్ యాదవ్, బీజేపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, పోచారం అధ్యక్షులు సురేష్ నాయక్, రాష్ట్ర నాయకులు గొంగళ్ల మహేష్, గుండ్ల ఆంజనేయులు గౌడ్, కాలేరు రామాజీ, ఎదగని శ్రీరాములు, కంభం లక్ష్మారెడ్డి, గుండ్ల బాలరాజ్, కొమ్మడి దామోదర్ రెడ్డి, యువమోర్చ పవన్ రెడ్డి, పల్లె మధుసూదన్, విక్రాంత్ రెడ్డి, బిజేపీ, ఇతర మోర్చా నాయకులు , కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాక

**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి ):** తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రేపు అనగా అది వారం నాడు తాటిపాముల గ్రామానికిరానున్నారని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తెలిపారు దాదాపు 16 కోట్ల రూపాయలతో బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమానికి 60 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం మరియు 25 లక్షల సీసీ రోడ్డు 500 కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి రావడం జరుగుతున్నది కావున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రారంభోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతున్నారు. నియోజకవర్గ



పరిధిలోని పలు మండలాల మండల శాఖ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ దరవత్ జూమ్మి లాల్ యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ ఎండి హాఫిజ్ బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాంలాలా ఆలయంలోకి ముసుగుతో వచ్చిన మహిళ..

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశవ్యాప్తంగా ప్రముఖ ప్రాంతాల్లో భద్రతా కట్టుదిట్టం చేశారు. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయం వద్ద భద్రత మరింత కఠినతరం చేశారు. అయితే, అయోధ్యలో శుక్రవారం(మే 2) అనుమానాస్పదంగా ఉన్న ఒక ముస్లిం మహిళను భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకోవడం కలకలం రేపింది. మహారాష్ట్రకు చెందిన ఇరిమ్ అనే మహిళ రామ్ లల్లాను చూడటానికి అయోధ్యకు వచ్చింది. అయోధ్య పోలీసులు రామమందిర ప్రాంగణంలో అనుమానాస్పద ముస్లిం మహిళను అదుపులోకి తీసుకున్నారు. ఆమె రాంలాలా దర్శనం తర్వాత ప్రాంగణం నుండి బయటకు వెళుతుండగా, భద్రతా అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఎగ్జిట్ గేట్ వద్ద భద్రతా సిబ్బంది ప్రశ్నించినప్పుడు ఆ మహిళ దురుసుగా ప్రవర్తించింది. దీంతో ఏదో అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు కనిపించింది. దీంతో ఇది గమనించిన భద్రతా సిబ్బంది అనుమానం వచ్చింది. వెంటనే సదరు మహిళను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

# ఆదర్శ పాఠశాల హవెర్లీ బేస్ట్ ఉపాధ్యాయుల సమస్యల పై వినతి



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(మే 03)**
తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న హవెర్లీ బేస్ట్ టీచర్స్(హెచ్ బి టి )తెలంగాణ రాష్ట్ర కమిటీ తరుపున తెలంగాణ మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ (ఎడి)శ్రీనివాసచారిని కలసి సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగిందని హెచ్ బి టి రాష్ట్ర అధ్యక్షులు రెడ్డబోయిన నాగరాజు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అతి తక్కువ వేతనంతో ఒక పీరియడ్ కి 75 రూపాయలు తర్వాత140 రూపాయలు ప్రస్తుతం182 రూపాయల చొప్పున పని చేయడం జరుగుతుంది.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీకి అందిస్తున్న 390 రూపాయలను మాకు కూడా వర్తింప చేయాలని విన్నవించగా అడిషనల్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా అమలు చేస్తాను అని హామీ ఇచ్చారని అన్నారు.అదేవిదంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా జూన్ 2 వరకు రెన్యువల్ ఆర్డర్స్ వచ్చే విధంగా ప్రయత్నం చేయాలని కోరగా దానికి కచ్చితంగా జూన్ 2 వరకు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అందుకు అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసచారికి మా రాష్ట్ర కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు.

# కంఠ మహేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మే 3:**
కంఠ మహేశ్వర స్వామి కృపతో ప్రజలు, గౌడ కులస్తులు అందరు ఆనందంగా ఉండాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తూర్పుగూడెం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవం కంఠ మహేశ్వరస్వామి సురమాంబ కల్యాణోత్సవంలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తులంతా ఐక్యంగా ఉండి పెద్దఎత్తున తమ ఇష్ట దైవం కల్యాణం నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగరి గోవర్ధన్, కిషన్ రావు, నల్లు రామచంద్ర రెడ్డి, దాసరి శీను, సంకినేని రమేష్, చింతకుంట్ల వెంకన్న గౌడ సంఘం సొసైటీ సర్పంచ్ గుండగాని కొమురెల్లి గౌడ్, పెద్ద గౌడ్ గుండగాని రాములు, గౌడ సంఘం సభ్యులు గుండగాని మహేందర్, గుండగాని సుధాకర్, గుండ్ల వెంకన్న,



మల్లయ్య, రమేష్, అమరేందర్, గునిగంటి వెంకన్న, విక్రమ్, గుండగాని మల్లయ్య, గుండగాని ఎల్లయ్య, గుండ్ల ఉమేష్, గుండగాని మిన్నయ్య, మధు తదితరులు పాల్గొన్నారు

# దాహార్తి తీర్చడం కోసం సొంత ఖర్చులతో పైపులకు మరమ్మతులు చేయించిన.... దాయం ఝాన్సీ రాజిరెడ్డి



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మే 3:**
తమ కాలనీలో మంచినీరు రావడంలేదని అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోకపోవడంతో ఈ విషయాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకురాలు గాయం ఝాన్సీ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో వెంటనే స్పందించి మరమ్మత్తులకు తన వంతు ప్రయత్నం చేసింది. మండల పరిధిలోని వెంపటి ఎస్సీ కొత్త కాలనీలో గత కొన్ని నెలలుగా మంచినీళ్ల కోసం వేసిన పైప్ లైన్ శిథిలావస్థకు చేరుకొని మరమ్మతులకు నోచుకోక పోవడంతో మంచినీరు సప్లై కావడం లేదు. దీంతో ఈ విషయాన్ని పంచాయతీ మండల సంబంధిత అధికారులు,గ్రామ సెక్రెటరీ తో పాటు ఈ విషయాన్ని గ్రామంలో ఉన్న జిల్లా కాంగ్రెస్ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి వరకు తాత్కాలికంగా తన సొంత ఖర్చులతో కాలనీకి వెళ్లే పైప్ లైన్ తవ్వించి మరమ్మత్తులు చేయించారు. దీంతో కాలనీవాసులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్య, వైద్య వ్యాపారాన్ని రద్దు పరచాలి- ఏఐవైఎఫ్

**నమస్తే హైదరాబాద్ : :** విద్యా, వైద్య వ్యాపారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు పరచాలని ఏఐవైఎఫ్ మండలాధ్యక్షులు మారోజు నరసింహ చారి అన్నారు. శనివారం ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో జండా ఆవిష్కరణ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో యువకులను సమీకరించి వీరోచిత పోరాటం చేసింది ఏఐవైఎఫ్ అని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ యాక్ట్ ను రూపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు. పని హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకొని దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్, భూష శివ, చంద్రమౌళి, పూడూరు నరేష్, బాలగోని మత్స్యగిరి, ప్రశాంత్, ఉయ్యాల మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.




# మియాపూర్ లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని డాక్టర్స్ రెడ్డీస్ కాలనీ, కృష్ణ సాయి ఎనక్లేవ్, జనప్రియ వెస్ట్ సిటీ,ప్రశాంత్ నగర్, న్యూ ప్రశాంత్ నగర్ కాలనీలలో రూ. 2 కోట్ల 28 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు బిటి రోడ్ల నిర్మాణం పనులకు కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజవకర్గంలో యూజీడీ పనులను పూర్తి చేసిన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గాంధీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పసునూరు ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(మే 03)**
నాగారం మండల పరిధిలోని పసునూరులోని ఆదర్శ పాఠశాల %ఽ% జూనియర్ కళాశాలలో 2025-2026 విద్యా సంవత్స రానికి ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ బల్గూరి చంద్రబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎంపీసీ బైపిసి సిఈసి ఎంఈసి గ్రూపులకు 40 అడ్మిషన్ల చొప్పున మొత్తం 160 సీట్లు ఉన్నాయని తెలిపారు. మే 05 నుండి మే 20 2025 వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితా 26 మే 2025న నోటీసు బోర్డులో ప్రదర్శించబడుతుందని సర్టిఫికెట్ల ధృవీకరణ ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయడం మే 27 నుండి మే 31 2025 వరకు పూర్తవుతుందని అన్నారు. సీట్ల కేటాయింపు ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలలో మెరిట్ రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ఉంటుందని, ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన ఉంటుందని, ఉచితవిద్య,పాఠ్యపుస్తకాలు నోట్‌బుక్‌లు ఎంసెట్/ నీట్ కోచింగ్, కెరీర్ కౌన్సెలింగ్, బాలికలకు హాస్టల్ సౌకర్యం యానిమేషన్ %ఽ% ఐటీ, బ్యూటీ %ఽ% వెల్‌నెస్‌లో వృత్తిపరమైన కోర్సులు ఉన్నాయని విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని అన్నారు.

# ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ సహకారంతో 50 కిలోల బియ్యం పంపిణీ



**నమస్తే హైదరాబాద్ :** ఆలేరు పట్టణంలోని ద్వారకా నగర్ లో మార్గం లక్ష్మి మరణించడం జరిగింది. వారి కుటుంబానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ సహకారంతో 50 కిలోల బియ్యం శనివారం ఆలేరు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, మాజీ వార్డు మెంబర్ జింకల రామకృష్ణ యాదవ్, 4వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షులు సీసా సత్తయ్య, బిఆర్ఎస్ యువజన నాయకులు బీజని మధు కుమార్, కూతటి అంజన్ కుమార్,ఎండీ ఫయాజ్,చీట్టిమల్ల వెంకటేష్,గట్టు శ్రీనివాస్,రుద్రవేణి మహేష్ కాసులబాధ శశిప్రితం తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమాభివృద్ధికే భూ భారతి:- చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య" .

నమస్తే హైదరాబాద్ : నవాబ్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం పై రైతులకు అవగాహన సదస్సు లో పాల్గొన్న చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు "కాలే యాదయ్య". ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమాభివృద్ధి కోసమే ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. భూవివాదాల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో దోహదపడుతుందన్నారు.అనంతరం ఎమ్మెల్యే నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన %=౦%.3,06,000/- (రూపాయలు మూదులక్షల ఆరువేలు) విలువ గల 8 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతీక్ జైన్ , ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ధర్మసాగర్ దేవాదుల మూడో దశ పనులను పరిశీలించినమంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్ మే3 (నమస్తే హైదరాబాద్ ):దేవన్నపేట లోని దేవాదుల పంపు హౌస్ ను సందర్శించి, త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారులతో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద టన్నెల్ నిర్మాణ పనులను మంత్రులు, ఎమ్మెల్యేలు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మసాగర్ నుండి ఘనపూర్ రిజర్వాయర్ కు నిరంతరం రెండు పంపులు రన్నింగ్ అయితేనే స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, జనగామ





నియోజకవర్గాల రైతులకు సాగు నీరు అందించగలమణి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. దేవాదుల ప్రాజెకక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పం తో ప్రభుత్వం ఉ ఒదని2ఏళ్లలో దేవాదులను 100శాతం పూర్తి చేసి
నిర్దేశించిన ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని తెలిపారు తక్కువ ఖర్చులో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించాలన్నదే ప్రభుత్వ విధానమని
నీటి పారుదల శాఖకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగానే 23వేల కోట్ల నిధులను నీటి పారుదల శాఖకు నిధులు ఇవ్వడం జరిగిందని ఈ ఆర్థిక సంవత్సరంలోనే 5లక్షల కొత్త ఆయకట్టుకు సాగు నీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నావా అని తెలిపారు అందుకు అనుగుణంగానే పనులు పూర్తి చేసే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, నీటి పారుదల శాఖ స్పెషల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్, నీటి పారుదల శాఖ ఉన్నతతాధికారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహారాజ్ సేవలు భారతీయ సంస్కృతికి విలువైన ఆస్తిగా నిలుస్తాయి..

### కేతేశ్వర్ మహారాజ్ గారి సేవలు చిరస్మరణీయమైనవి - బిజెపి నాయకుడు శ్రీరాములు అందెల




నమస్తే హైదరాబాద్ : : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ప్రజాభవన్‌లో భాగ్యనగర్ మరియు సికింద్రాబాద్ రాజ్ పురోహితుల సమాజం ఆధ్వర్యంలో శ్రీ కేతేశ్వర్ మహారాజ్ గారి పుణ్యతిథి సందర్భంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీరాములు అందెల పాల్గొని మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ,కేతేశ్వర్ మహారాజ్ వేదాలు, శాస్త్రాలు,పురాణాలలో విశేష పాండిత్యం కలిగినవారని,ధార్మిక మార్గదర్శకులుగా ప్రజలకు ప్రేరణగా నిలిచారన్నారు. యువతకు సనాతన ధర్మ విలువలు బోధించడంలో ఆయన ఎనలేని సేవలు అందించారని ప్రశంసించారు. సమాజంలో ఐక్యతను స్థాపించడానికి ఆయన నిర్వహించిన సత్సంగాలు,సామూహిక పూజలు,అన్నదానాలు ఎంతో ప్రభావితం చేశాయని,వారి జీవితం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.కేతేశ్వర్ మహారాజ్ సేవలు భారతీయ సంస్కృతికి విలువైన ఆస్తిగా నిలుస్తాయని అన్నారు.కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రాజ్ పురోహిత్ సమాజ్ కమిటీ సభ్యులు, అనేకమంది భక్తులు పాల్గొన్నారు.

## ముగిసిన మోటకొండూరు ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్

- ప్రథమ బహుమతి సొంతం చేసుకున్న మోటకొండూర్ లెవెన్ వారియర్స్
- ముఖ్య అతిథిగా ఎస్వోటీ అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహా రెడ్డి
- ప్రథమ బహుమతి నగదు 31వేలు, శిల్డ్ అందజేత




నమస్తే హైదరాబాద్ :
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఎం.డి, చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చామల బాను చందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత నెల 20 తారీఖున నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో 22 టీములకు పాల్గొన్నాయి. శనివారం ఫైనల్ కు చేరిన టీమ్ లు మాటూరు టీం,మోటాకొండూర్ లెవెన్ వారియర్స్ చేరుకోగా మోట కొండూరు లెవెన్ వారియర్స్ విజయం సాధించింది.
మొదటి బహుమతి మోటా కొండూరు లెవెన్ వారియర్స్ కు మొదటి బహుమతి 31 వేల రూపాయల నగదు రెండవ బహుమతి మాటూరు టీం 21వేల రూపాయల నగదు బహుమతి, షీల్డ్ ఎస్ఓటి అడిషనల్ డీసీపీ నంద్యాల నరసింహారెడ్డి చేతుల మీదుగా ప్రదానం చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం పి ఎల్ టోర్నమెంట్ ఏర్పాటు చేసిన చామల భానుచందర్ రెడ్డిని అభినందించారు. మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేయాలని యువతను చైతన్య పరుస్తూ ముందుకు వెళ్లాలని కోరారు.
గెలుపు ఓటములు సహజమని,యుతవ సన్మార్గం లో నడవాలంటే మీరే దిక్సూచిగా వ్యవహరించాలి వారి తల్లి తండ్రుల పాత్ర ఎంతో అవసరం అని గంజాయి, డ్రగ్స్ , ఆన్ లైన్ బెట్టింగ్స్ ఆడి నిండు ప్రాణాలు బలిచేసుకోవద్దని యువతను ఉద్దేశించి అన్నారు ఈ కార్యక్రమంలో మోటకొండూరు ఎస్ ఐ నాగుల ఉపేందర్ యాదవ్, ప్రముఖ న్యాయవాది సామ రాజేందర్ రెడ్డి, చామల ఫౌండేషన్ చైర్మన్ చామల ఉదయ్ చందర్ రెడ్డి, చామల సురేష్ రెడ్డి , క్రీడల ఆర్గనైజర్ లు కర్రె ప్రవీణ్, శ్రీకాంత్, పృధ్వి, మహేష్, ప్రదీప్, భీమర్జున్, విజయ రెడ్డి, ఇలియాజ్,అవినాష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## హరితసేన ఆధ్వర్యంలోమొక్కలు నాటిన జయన్ గ్రూప్ అఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ కల్లెపు నవీన్ రావు...



నమస్తే హైదరాబాద్ : మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఛాలెంజ్ హరితసేన లో భాగంగా సిద్దిపేట జిల్లా హరితసేన ఇంచార్జ్ చెప్యాల రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గం లోని అంగడి కిష్టాపూర్ గ్రామంలోని దుర్గా మాత దేవస్థానం పరిధిలో మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉందని కల్లెపు నవీన్ రావు అన్నారు.అదే విదంగా తన పుట్టినరోజు సందర్బంగా మొక్కను నాటి దుర్గ మాత దేవాలయ నిర్మాన పనుల కోసం 75 వేల రూపాయల చెక్కును అందచేయడం ఆనందంగా ఉందన్నారు. తమ గోదాముల వద్ద హమలీలతో కలసి మొక్కను నాటి పుట్టినరోజు సంబరాలు చేసుకోవడమే కాకుండా మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యతని సూచించారు . వేడుక ఏదైనా మొక్కను నాటే సంస్కృతి నేటి యువతరం అలవారుచుకోవాలన్నారు. మంచి ఆక్సీజన్ కావాలాన్న, ప్రకృతి ని కాపాడుకోవాలాన్న మొక్కలు నాటాలని కోరారు. ఇంతటి మంచి కార్యక్రమం లో అవకాశం కల్పించిన జోగినపల్లి సంతోష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో హరితసేన రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్, గజ్వేల్ నియోజకవర్గ హరితసేన ఇంచార్జ్ అనిల్ మొగిలి,సర్పంచ్ రాములు గౌడ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# దేవయ్య ఆశయాన్ని కొనసాగిస్తాం

## సిపిఎంజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాలా వీరయ్య





**నమస్తే హైదరాబాద్ :**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తాళ్ళు ఊకల్ గ్రామనికి చెందిన కామ్రేడ్ పుల్లూరు దేవయ్య సంస్కరణ సభ ను ఉద్దేశించి ముఖ్యఅతిథిగా పాల్గొన్నా కామ్రేడ్ అల్వాల్ వీరయ్య మాట్లాడుతూ, కా దేవయ్య ఉన్నంతకాలం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని గుర్తు చేశారు, ఊకలూ గ్రామంలో అనేక మందికి ఉ పాధి హామీ కార్డులు ఇప్పించారని, ఉపాది హామీ పనిలో జరిగిన అవకతవకులనూ వెలికి తీసి, ఎప్పటికప్పుడు గ్రామంలో పేదలకి ఉపాధి పనులు డబ్బులు పడేలా చూసేవారు అని గుర్తు చేశారు, గ్రామీణ పేదలకు పెన్షన్స్ ఇవ్వాలని ఆందోళన నిర్వహించే వారిని చెప్పారు, దేవన్న పార్టీ నుంచి వారి కుటుంబానికి దూరమైన మా హృదయలల్లో ఎప్పడికి నిలిచి ఉంటారని వీరన్న గుర్తు చేశారు, దేవన్న ఇప్పుడు లేరూ అన్న విషయాన్ని పార్టీ జీర్ణించుకోలేకపోతుందని ఆయన ఉదయ విధారకం అయ్యారు, భవిష్యత్తులో దేవున్నా ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తామని, దేవన్నా ఆశయాన్ని ముందు తీసుకుపోయేలా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కృషి చేయాలని వీరన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజన్న మండల కమిటీ సభ్యులు బోడ పట్ల రాజశేఖర్ కందల రమేష్ ,కేపీఎస్ మండల కన్వీనర్ బాణాల ఎల్లయ్య దేవన్న సతీమణి పద్మ కుమారుడు క్రాంతి కుమార్, గ్రామ నాయకులు కందుల శ్రీనివాస్ పుల్లూరు నాగరాజు, అల్లి శ్రీనివాస్ రెడ్డి పాల్వాయి ఎల్లమ్మ లావణ్య,లలిత తదితరులు పాల్గొన్నారు

# ఇండ్ల సెలక్షన్లో జరిగిన అవకతవకలు



మహబూబాబాద్ డిస్టిక్ తొర్రూర్ మండల్ .కంతాయపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సెలక్షన్లో జరిగిన అవకతవకలు గురించి నేడు ఆర్డీవో గారికి మరియు ఎంపీడీవో గారికి కంటయపాలెం గ్రామం నుండి అఖిలపక్షంగా మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో గారు నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరుగుతుందని ఎలాంటి ఆస్తులు ఉన్న వారిని వెరిఫికేషన్ లో తొలగిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వెరిఫికేషన్ అయిపోయిన తర్వాత సెలెక్ట్ అయిన వారిని గ్రామపంచాయతీలో నోటీస్ బోర్డులో పెట్టడం జరుగుతుంది. అందులో కూడా ఏదైనా అభ్యంతరాలు ఉంటే అక్కడ తెలుపచ్చని తెలిపితే అక్కడ కూడా తొలగించే అవకాశం ఉంటదని నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇల్లు అ%శీ%దేవిధంగా అధికారులు కృషి చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది.ఇందిరమ్మ కమిటీలు అర్హత లేని వారిని సెలెక్ట్ చేసిన వెరిఫికేషన్ లో తీసేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మండల సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్, మాజీ సర్పంచ్ పల్లె సర్వయ్య, గ్రామ సిపిఎం పార్టీ కార్యదర్శి మరక సాంబయ్య, బిఆర్ఎస్ సోషల్ మీడియా తొర్రూర్ అధ్యక్షులు యర్రం రాజు, బిఆర్ఎస్ పార్టీ కంటయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు గోసంగి భాస్కర్, సిపిఐ నాయకులు నిమ్మల ఐలయ్య,బిజెపి మండల నాయకులు మరక సందీప్, బిజెపి గ్రామ శాఖ కార్యదర్శి గోనె మహేష్, ఆవుల వెంకన్న, బాల్య ప్రశాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ కగార్ ఆదివాసులపై దాడులను వెంటనే ఆపాలి..

## సిపిఐఎంఎల్ ప్రతిఘటన రెండు తెలుగు రాష్ట్రాల కార్యదర్శి ఆనంద్ డిమాండ్..

**నమస్తే హైదరాబాద్ :**
సిపిఐ ఎంఎల్ ప్రతిఘటన పార్టీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కార్యదర్శి ఆనంద్

ప్రెస్ నోట్ విడుదల చేశారు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ సైనిక దళాలు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలపై చేసిన దారుణమైన నేరాలను. సామూహిక హత్యలను ఖండించండి! ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఉగ్రవాదాన్ని విడుదల చేయడం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమానవీయ వైఖరిని మా పార్టీ ( సిపిఐఎంఎల్) ప్రతిఘటన తెలుగు రాష్ట్ర కమిటీ లు తీవ్రంగా ఖండిస్తుంది. విప్లవాత్మక ఉద్యమాన్ని అణచివేయడానికి అమాయక ఆదివాసీల గిరిజనులను సామూహిక హత్యలు. అడవి ప్రాంతంలో నివసిస్తున్న అటువంటి ఆదివాసులపై మావోయిస్టులు అని పేరుతోటి ఎన్కౌంటర్లు చేస్తూ ప్రాణాలు తీస్తున్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి వెంటనే మానుకోవాలి కార్పొరేట్ సంస్థలు, బూర్జువా .భూస్వామ్య వర్గాలకు అనుకూలంగా ఇది జరిగింది. భారతదేశం అంతటా నక్సలైట్లను పూర్తిగా ప్రక్షాళన చేయడానికి లేదా నిర్మూలించడానికి భారత కేంద్ర ప్రభుత్వ హోంమంత్రి అమిత్ షా మార్చి 31, 2026 ను గడువుగా ప్రకటించారు. చరిత్రలో అది ఎప్పుడూ జరగలేదు.ప్రజలు అవిశ్రాంతంగా ప్రతిఘటించి పాలక వర్గాలను చెత్తబుట్టలో పడేస్తారు. ఛత్తీస్‌గఢ్‌లో ఇది మావోయిస్టులు చేసే యుద్ధం లేదా యుద్ధం కాదు, కానీ మావోయిస్టుల పేరుతో



అమాయక ఆదివాసీ గిరిజన ప్రజలను చంపుతున్నారు. వర్గ శత్రువుల నిర్మూలన సిద్ధాంతం' లేదా మావోయిస్టులు వర్గ శత్రువులను చంపడం, దీనిని కామ్రేడ్,, ద్వారా ప్రకటించబడింది. చారు మజుందార్ రాష్ట్రాన్ని అలాంటి పరిస్థితికి తీసుకువచ్చారు. "వర్గ శత్రువుల నిర్మూలన సిద్ధాంతం" ద్వారా విప్లవాత్మక ఉద్యమం ఎప్పటికీ అభివృద్ధి చెందదు. ప్రజాసంఘాలు మరియు ప్రజాసంఘాల ద్వారా మాత్రమే విప్లవాత్మక ఉద్యమం అభివృద్ధి చెందుతుంది. అది కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి. ప్రకటించిన "ప్రతిఘటన పోరాటం" మార్గంలో ఉంది. సైనిక దళాలు అమాయక ఆదివాసీలను సామూహిక హత్యలు దారుణమైన నేరాలను అందరూ తీవ్రంగా ఖండించాలి . కామ్రేడ్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కార్యదర్శి ఆనంద్ పత్రిక ప్రకటన విడుదల చేసారు

# డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో జరిగిన అవినీతి పై పూర్తి గా న్యాయవిచరణ జరపాలి

- ప్రభుత్వాన్ని ఎమ్మెల్యేని బద్నామ్ చేస్తే తాటతీస్తాం
- వారి వెనక ఎంత పెద్ద వాళ్ళు ఉన్న వదిలేది లేదు,దోషులను కఠినంగా శిక్షించాలి
- కొంతమంది జర్నలిస్టు ముసుగులో డబుల్ బెడ్రూంలో భారీగా వసూళ్లు
- నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తాం



**నమస్తే హైదరాబాద్ :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం లోని చిన్నగూడూరు మండల కేంద్రంలో దాశరధి సెంటర్లో కాంగ్రెస్ పార్టీ గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ఇండ్లు విషయంపై విలేకరుల సమావేశం శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బత్యం రమేష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని నాగేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మండల కేంద్రంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయం లో చిన్నగూడూరు మండలనికి చెందిన కొంతమంది జర్నలిస్ట్ ముసుగులో నిరుపేదల నుండి భారీగా సుమారు 20 లక్షల రూపాయలు వసూలు చేశారని ప్రజలు చర్చించుకుంటారు. అది వాస్తవ అవాస్తవ డబ్బులు తీసుకునే క్రమంలో వీడియోలు ఉన్నాయ్ ఆ వీడియోలు కూడా బయట పెట్టాలి . ఆ విషయం పూర్తిగా న్యాయ విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలి వారి వెనక ఎంత పెద్దవాళ్ళు ఉన్నా వాళ్లని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. పార్టీ పేరు చెప్పి భారీగా డబ్బులు వసూలు చేసి ఇటు పార్టీని,అటు ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యేని బద్నాము చేస్తున్నరు. మా ఎమ్మెల్యే విప్ డాక్టర్ రామచంద్రనాయక్ నియోజకవర్గ అభివృద్ధి చేయడమే వారి లక్ష్యం అవినీతిని అంతం చేయడమే వారి కోరిక అంత మంచి ఎమ్మెల్యేని బద్నాము చేయాలని చూస్తే ఒక్కొక్కడి తాట తీస్తాం. మచ్చలేని మా నాయకుడు. ఖబర్దార్ మండల కేంద్రం అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకుండేది లేదు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు విషయంలో తప్పు చేసినవారిని ఎవరిని వదల పెట్టాం తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని వసుళ్ళకు పాల్పడితే ఎవరైనా అడుగుతే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వాలని వారు తెలిపారు. నిరుపేదలకు ఇంద్రమ్మ ఇండ్లు ఇస్తాం. ఈ కార్యక్రమంలో.మండల నాయకులు ఆవుల బిక్షపతి, గంగరబోయిన శ్రీనివాస్, గాడిపల్లి, అనిల్ కొత్త శేఖర్, జహంగీర్ ఫాష, దాసరి శ్రీనివాస్, కంచనపల్లి వెంకన్న, గంగాధర్ ఉప్పలయ్య, రఫీ, గుండ్ల నిరంజన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# బదిలీ పై వెళుతున్న యూనియన్ బ్యాంకు మేనేజర్ పూజారి ఆంజనేయులు నాయక్.

**నమస్తే హైదరాబాద్ :** , తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ లోని బాలసముద్ర బ్రాంచ్ లో మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న పూజారి ఆంజనేయులు నాయక్ బదిలీపై వెళు ‗న్న ఆయనను బ్యాంకు సిబ్బంది ఘనంగా సన్మాణించడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ పూజారి ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ బాలసముద్రం బ్రాంచ్ లో నేను వచ్చినప్పుడు నుండి బ్యాంకు యొక్క లావాదేవీలు మెరుగుపరచి బ్యాంకు యొక్క ఆర్థిక స్థితిని మెరుగు పరచమన్నారు. బ్యాంకు యొక్క లావాదీవులు పెంచడానికి సిబ్బంది బాగ సహకరించిన్నారు వారికి ధన్యవాదములు తెలియజేసారు. ఇక్కడ గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువ రావడం జరుతుందన్నారు వారికి సేవ చేయడం మా బ్యాంకు సిబ్బంది పూర్వ జన్మలో చేసుకొన్న పుణ్యము అని అన్నారు. బ్యాంకు సిబ్బంది అందురు కలిసికట్టుగా పనిచేయడం వల్ల బ్యాంకు యొక్క బిజినెస్ బాగ పెంచాము అని అన్నారు. అనంతరం బ్యాంకు వినియోగదారులు మాట్లాడుతూ మేనేజర్ చాలా మంచి మృదు స్వభావి అని, వినియోగ దారులతో



కలివిడిగా మాట్లాడేవాడన్నారు. ఆయన అనేక లోనులు మంజూరు చేసి, అటు బ్యాంకు లావదీవులు పెంచి, వినియోగదారులను ఆర్థికంగా ఎదగడానికి మేనేజర్ సహరి%శీ%చారన్నారు. ఆయన సేవలను వినియోగదారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు సిబ్బంది. అసిస్టెంట్ మేనేజర్ మన్సూర్,విష్ణువర్ధనరెడ్డి, సాయితేజరెడ్డి, నవీన్ కుమార్,ఆదినారాయణ,మాజీ సింగలవిండో అధ్యక్షుడు బాగేపల్లి చలపతి, వెంకటనారాయణ, సిద్ధారెడ్డి,మాజీ ఎంపిటిసి రమణయ్య, చెన్నకృష్ణ, సత్యనారాయణ, మహేష్ కోటకొండ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ఈఈయూ 327 యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు




**నమస్తే హైదరాబాద్ :** మునుగోడు మండల కేంద్రంలో తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 327 యూనియన్ మునుగోడు సెక్షన్ లీడర్ పెరుమాల్ల నరసింహ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఐఎన్టియుసి, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిస్కాం ప్రెసిడెంట్ ఏం సురేష్ కుమార్ పాల్గొని యూనియన్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు..విద్యుత్ కార్మికులు ఆర్టిజన్లు ఎదుర్కొంటున్న సమస్యలు సాధన కోసం 327 యూనియన్ పని చేస్తుందన్నారు.

ప్రతి ఒక్కరు యూనియన్ బలోపేతం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.నల్గొండ డివిజన్ ప్రెసిడెంట్ కే సమ్మిరెడ్డి,సెక్రటరీ పాండు, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకరయ్య,సెక్షన్ లీడర్ పెరుమాళ్ళ నరసింహ, సిహెచ్ నాగయ్య స్వామి రెడ్డి ,వెంకటరమణ భిక్షమయ్య,ముత్యం, వరప్రసాద్ , మోహన్ రెడ్డి,అనిల్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు..

## వడగండ్ల వాన వల్ల రైతులకు జరిగిన నష్టం పై తక్షణ చర్యలు తీసుకోండి.

### తక్షణ ఆర్థిక సాయం అందేలా చూడాలని రవిరాల రైతులు..



**నమస్తే హైదరాబాద్ :** మహేశ్వరం నియోజకవర్గంలోని పలు మండలాల్లో వడగండ్ల వాన రైతులను నట్టేట ముంచింది.తుక్కుగూడ మండలంలోని రవిరాల గ్రామాల్లో శుక్రవారం రాత్రి కురిసిన ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన వల్ల చేతికొచ్చిన వరి పంట పూర్తిగా నష్టపోయింది.కందిరీగల గ్రామానికి చెందిన శ్రీకాంత్ తండ్రి పెద్ద యాదయ్య సాగుచేసిన మూడు ఎకరాల వరి పంట పూర్తిగా నేలపాలైంది, గుట్టాల శేఖర్,సుయోధన్ పోలేమోని అలాగే చిన్న,సన్నకారు రైతులు పండించిన ఆకుకూరలు, కూరగాయల చెట్లు కూడా పూర్తిగా దెబ్బతిన్నాయి.ఈ పరిస్థితుల్లో తుక్కుగూడ మున్సిపాలిటీ అధికారులు,నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకులు కలసి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి,నష్టపోయిన రైతులకు తక్షణ ఆర్థిక సాయం అందేలా చూడాలని రవిరాల రైతులు కోరుతున్నాం.


## మజ్జిగ పంపిణీ...



**నమస్తే హైదరాబాద్ :** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, డాక్టర్ నల్ల మాధురి డాక్టర్ దిలీఫ్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా భువనగిరి బస్టాండ్ ఆవరణలో శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సేవా సమితి భువనగిరి సభ్యులు సోమ కృష్ణమూర్తి, చింతపండు రాజు, పెంట బాలరాజు, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ తదితరులు దంపతులను ఆశీర్వదించారు.

## కార్మిక వ్యతిరేకి నరేంద్ర మోడీ 20న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

### దాసరిపాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు




**నమస్తే హైదరాబాద్ :**
కార్మిక వ్యతిరేకి దేశ ప్రధాని నరేంద్ర మోడీ ని ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు ఈ రోజున సిఐటియు ఆధ్వర్యంలో మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ భువనగిరి పట్టణంలో అంగన్వాడి హమాలి ఇండస్ట్రీ ఏరియాలో పరిశ్రమలకు పరిశ్రమలా యజమానులకు వివిధ రంగాల యాజమాన్యాలకు సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది
ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్మిక వర్గ వ్యతిరేకని కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను యజమానాలకు కట్టబెడుతూ కార్మికుల శ్రమను దోచుకోవడానికి అవకాశం ఇస్తున్నారని 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా చేసి కార్మికులను యాజమాన్యానికి దాసులుగా చేస్తున్నదని కార్మిక వర్గంపై అనేక రూపాల దాడి చేస్తున్నదని లక్షలాదిమంది కార్మిక వర్గం స్కీం వర్కర్లుగా అసంఘటిత రంగంలో ప్రభుత్వ రంగాల్లో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా కార్మికులుగా పనిచేస్తున్నారని నేటికీ ఎలాంటి చట్టాలు అమలు చేయకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నదని స్కీం వర్కర్లను పర్మిట్ చేయాలని కార్మికులకు అందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని కార్మిక చట్టాలు అన్ని రంగాల్లో అమలు చేయాలని తదితర డిమాండ్ల పైన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణా అంగన్వాడీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వర్ రమాకుమారి సత్తయ్య వెంకటేశం రామకృష్ణారెడ్డి దినేష్ ఎల్లేష్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## మోడీకి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపిన బీసీ సంఘం..



**నమస్తే హైదరాబాద్ :** ఉదయం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డు లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి బీసీలకు రావలసిన రిజర్వేషన్ల ను జనాభా దామాషా ప్రకారం వర్తింపజేయాలని ఉద్దేశంతో దేశవ్యాప్తంగా జనగణన లో కులగణన కూడా చేస్తామని చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం పట్ల కృతజ్ఞత భావంతో వారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా బీసీల తరపున ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తూ బీసీలంతా వారికి రుణపడి ఉంటారని అన్నారు. ప్రధాని మోడీ కులగణన నిర్ణయం తీసుకోవడం దేశంలో ఏ రాజకీయ పార్టీ ఘనత కాదని, గత 30, 40 సంవత్సరాల నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని బీసీ సంఘాలన్నీ నిరంతరం అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన పోరాటాలు చేస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ లో ధర్నాలు, పార్లమెంటు ముట్టడిలు చేస్తూ జాతీయస్థాయిలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్ని రాష్ట్రాల బీసీ సంఘం నాయకులతో కమిటీలు ఏర్పాటు చేసి జాతీయస్థాయిలో మేమెంతో మాకంత అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలు, ధర్నాలు అనేకసార్లు ఢిల్లీ స్థాయిలో చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి సాధించుకున్న ఘనత శ్రీనివాస్ గౌడ్ మరియు బీసీ నాయకులదే అని అన్నారు. ఇప్పటివరకు 78 సంవత్సరాల భారత స్వాతంత్ర పాలనలో పాలకులు బీసీలను ఓట్లు వేసే యంత్రాలు లాగానే చూశారు కానీ బీసీల సంక్షేమాన్ని అభివృద్ధిని పట్టించుకోక పోగా ఉక్కు పాదంతో అన్నివేసినారనీ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంతా ఐక్యంతో ఉండి తమకు రావలసిన రిజర్వేషన్లు, చట్టసభల్లో, విద్యా ఉద్యోగాలలో, స్థానిక సంస్థలల్లో50% రిజర్వేషన్లు మరియు బీసీల రాజ్యాధికారం వచ్చేవరకు నిరంతరం ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కంచుకొమ్ముల వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న యాదవ్, బండపల్లి శ్రీనివాస్ గౌడ్, తన్నీరు వాసుదేవ్, కోడి లింగ యాదవ్, మమతపురం వెంకటేశ్వర్లు, ఎలగందుల వెంకటేశ్వర్లు, బంటు నాగేందర్, జక్కుల రామచందర్ యాదవ్, గంగాధర జానకి రాములు, తండు కృష్ణ, శీలం శ్రీను, భరత్, తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ప్రతి 10 నిమిషాలకు బస్సు....

### చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత



**నమస్తే హైదరాబాద్ :**
చెంగిచెర్లః చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి నడిచే ప్రత్యేక రైలు ప్రయాణికుల రవాణా సౌకర్యార్థం ఉదయం 4.20 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు నడుపుతున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో శనివారం ఆమే మాట్లాడుతు చెర్లపల్లి రైల్వే స్టేషన్ కు మణుగూరు, చెన్నై ఎక్ ప్రెస్ ప్రత్యేక రైల్లు ప్రతి రోజు ఉదయం చేరుకుంటున్నందున వారి రవాణా సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. చెర్లపల్లి నుండి సికింద్రాబాద్ వయా మల్లాపూర్, హబ్సిగూడ మీదుగా వెళ్లే 250సీ రూట్ బస్సులు ఉదయం 4.20 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక్క బస్సు నడుస్తున్నట్లు చెప్పారు. చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉప్పల్ మీదుగా చార్మినార్ వెళ్లే రూట్ నెంబర్ 71ఏ ఉదయం 5.20 నుండి రాత్రి 8.40 గంటల వరకు ప్రతి 20 నిమిషాలకు ఒక్క బస్సు, చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి పటాన్ చెరువుకు ఉదయం 4.25 నుండి 9.50 గంట వరకు ప్రతి 30 నిమిషాలకు ఒక్క బస్సు, పటాన్ చెరువు నుండి చెర్లపల్లి రైల్వే స్టేషన్ కు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 3.15 వరకు ప్రతి 30 నిమిషాలకు ఒక్క బస్సు, చెర్లపల్లి నుండి ఇసీఐఎల్ మీదుగా సికింద్రాబాద్ వెళ్లే రూట్ నెంబర్ 18హెచ్ ఉదయం 4.30 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక్క బస్సు, చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉప్పల్, ఎల్ బీ నగర్ మీదుగా మెహిదిపట్నం వెళ్లే రూట్ నెంబర్ 300 ఉదయం 3.30 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు, చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉప్పల్, రామంతాపూర్, హిమాయత్ నగర్ మీదుగా బోరబండకు వెళ్లే రూట్ నెంబర్ 113ఎఫ్ ఉదయం 8.35 గంటల నుండి రాత్రి 7.35 గంటల వరకు నడపుతున్నట్లు తెలిపారు. రైలు ప్రయాణికుల సౌకర్యార్థం చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉప్పల్ మీదుగా 139 బస్ సర్వీసులను నడుపుతుండగా ఇటీవల మరో 123 బస్సులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సు సేవలను ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆమే కోరారు.

# సినిమా



## నానితో ఉన్న ఈ అమ్మడు ఎవరో తెలుసా..

నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటున్నాడు. వరుసగా విభిన్న కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తూ హిట్స్ అందుకుంటున్నాడు నాని. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం, రీసెంట్ గా హిట్ 3 సినిమాలతో అందుకున్నాడు నాని. శైలేష్ దర్శకత్వంలో తెరకెక్కిన హిట్ 3 సినిమా భారీ హిట్ అందుకున్నాడు. అలాగే ఈ సినిమా కలెక్షన్స్ లోనూ కుమ్మేస్తుంది. నాని మరోసారి మాస్ అవతార్ లో ఆకట్టుకున్నాడు. ఇదిలా ఉంటే నానికి సంబంధించిన కొన్ని ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.అలాగే ఇప్పుడు నాని ఫొటో ఒకటి చక్కర్లు కొడుతుంది.ఈ ఫొటోలో నానితో ఉన్న అమ్మాయి ఎవరో గుర్తుపట్టారా.? ఆ అమ్మడు నానితో కలిసి హాయ్ నాన్న సినిమాలో నటించింది.నానితో కలిసి ఉన్న ఈ అమ్మాయి పేరు దృష్టి తల్వార్. ఢిల్లీకి చెందిన ఈ బ్యూటీ 1998 ఆగస్ట్ 30న జన్మించింది. ముందుగా టిక్ టాక్ వీడియోస్, ఆ తర్వాత యూట్యూబ్ వీడియోస్, ఇన్ స్టాలో రీల్స్ చేసి చాలా పాపులర్ అయ్యింది. ఆ తర్వాత మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. 2022లో పంజాబీ చిత్రం చోబ్బర్ తో సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ.. ఓవైపు పంజాబీ ఇండస్ట్రీలో వరుస సినిమాలు చేస్తూ మరోవైపు సోషల్ మీడియాలో తనకంటూ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది.

ఇక అదే క్రేజ్ తో ఈ బ్యూటీ టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. న్యాచురల్ స్టార్ నాని నటించిన హాయ్ నాన్న సినిమాలో ఛాన్స్ కొట్టేసింది. ఇందులో మృణాల్ ఠాకూర్ చెల్లి పాత్రలో కనిపించింది. అలాగే ఈ అమ్మడు ప్రైవేట్ సాంగ్స్ కూడా చేసింది. మొన్నామధ్య ఫ్లై అనే పంజాబీ పాటలో కనిపించింది ఈ వయ్యారి.. ప్రస్తుతం ఆమె ఇన్ స్టాలో 139 కే ఫాలోవర్స్ ఉన్నారు. తాజాగా ఈ బ్యూటీ తన ఇన్ స్టాలో షేర్ చేసిన ఫోటోస్, వీడియోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి. దీంతో ఈ అమ్మడు గురించి సెర్చింగ్ స్టార్ట్ చేశారు ఫ్యాన్స్.



## క్యాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం పరారే..



వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. ఎన్నో పోషకాలు దాగున్న వెల్లుల్లిని రోజూ తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. ఎందుకంటే వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మీ రెగ్యులర్ డైట్‌లో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి..వెల్లుల్లి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు.. వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ ఆరోగ్యానికి మంచిది. వెల్లుల్లిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.. అనేక ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని రక్షిస్తుంది.వెల్లుల్లి మన గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లిని తీసుకోవాలి.. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది.వెల్లుల్లి తినడం వల్ల కలిగే శోథ నిరోధక లక్షణాలు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు ఉన్నవారు ముఖ్యంగా వెల్లుల్లిని తమ ఆహారంలో చేర్చుకోవాలి.ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కణ నష్టం నుండి రక్షిస్తుంది. ఆక్సీకరణ నష్టాన్ని కూడా నివారిస్తుంది. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో కూడా పోరాడుతుంది.వెల్లుల్లి జీర్ణ ఆరోగ్యానికి మంచిది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలకు మద్దతు ఇస్తుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇది మంచి డీటాక్స్ లాగా పనిచేస్తుంది. వెల్లుల్లి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. చర్మ సమస్యలు, మొటిమలతో పోరాడుతుంది. ముఖం మీద ముడతలు తొలగిపోతాయి. వెల్లుల్లి వినియోగం జీవక్రియ రేటును పెంచుతుంది.

## ఈవీ బైక్ మార్కెట్‌లోకి స్కోడా.. కాన్సెప్ట్ ఈవీ బైక్ అదిరిందిగా..!



ఇప్పటివరకు కార్ల తయారీ బ్రాండ్‌గానే ఉన్న స్కోడా ఆటో త్వరలో మోటార్‌బైక్‌లను తయారు చేయనుందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలే స్కోడా కంపెనీ స్లావియా బి కాన్సెప్ట్ ఈవీ బైక్‌ను ఆవిష్కరించింది. ఈ కాన్సెప్ట్ బైక్ లౌరిన్ %d% క్లెమెంట్ ఉత్పత్తి చేసిన మొట్టమొదటి మోటార్‌సైకిల్ స్కోడా బిని పోలి ఉంటుంది. స్కోడా బి 1899 ప్రాంతంలో ప్రారంభించారు. అలాగే ఈ బైక్ 240 సీసీ ఇంజిన్‌తో వస్తుంది. ఈ బైక్ 1.75 హెచ్‌పీ గరిష్ట పవర్ అవుట్‌పుట్‌ను అందిస్తుంది. అలాగే ఈ బైక్ గరిష్టంగా 40 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. స్కోడా బికి గేర్‌బాక్స్ లేదు. అలాగే వెనుక చక్రాలకు శక్తినిచ్చే ఫ్లాట్ బెల్ట్‌తో వస్తుంది. 1899-1904 మధ్య ఎల్%d%కే కేవలం 540 యూనిట్ల మోటార్‌సైకిళ్లను మాత్రమే ఉత్పత్తి చేసింది. ఇప్పుడు, స్కోడా స్లావియా బికి రొమైన్ బుకైల్ రూపొందించిన ఎలక్ట్రిక్ అవతార్‌తో మన ముందుకు వచ్చింది.స్కోడా స్లావియా బి కాన్సెప్ట్ కొత్తగా ప్రారంభం కావచ్చు. స్కోడా బి ఫ్రేమ్‌లో ఒక ఇంజిన్‌ను ఉంచారు. బుకైల్ ఆ నిర్దిష్ట స్థలాన్ని ఖాళీగా ఉంచి, ఫ్లోటింగ్ ఎల్%d%కే లోగోను జోడించి కాన్సెప్ట్ బిని రూపొందించారు. ఈ డిజైన్ వివరాలతో పాటు స్కోడా స్లావియా బి కాన్సెప్ట్‌లో యూఎస్‌డీ ఫ్రంట్ ఫోర్కులు, పెద్ద అల్లాయ్ వీల్స్, తక్కువ సెట్ హ్యాండిల్ బార్ వంటి అంశాలు కేఫ్-రేసర్ డిజైన్‌తో ఆకట్టుకుంటుంది. స్లావియా బిలో ఖాళీ ఫ్రేమ్ వెనుక అమర్చిన లెదర్ సీటు, టూల్ బ్యాగ్ కూడా ఉంటాయి. స్కోడా బి కాన్సెప్ట్ కొత్త కాన్సెప్ట్‌లు, భవిష్యత్ విధానాలను రూపొందించడంలో బ్రాండ్‌కు సంబంధించిన సృజనాత్మకతను ప్రదర్శిస్తుంది. అయితే బి కాన్సెప్ట్ లాంచ్ గురించి ఇంకా ఎటువంటి వివరాలు లేవు. ఎలక్ట్రిక్ బైక్‌కు సంబంధించిన స్పెక్స్ గురించి బ్రాండ్ కూడా అధికారికంగా ఎలాంటి వివరాలను తెలపడం లేదు.

## కింగ్ కోహ్లీని ఊరిస్తున్న భారీ భారీ రికార్డులు



పాయింట్స్ టేబుల్‌లో ఫస్ట్ ప్లేస్‌తో పాటు ప్లేఆఫ్స్‌కు అధికారికంగా అర్హత సాధించడమే లక్ష్యంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బరిలోకి దిగబోతుంది. శనివారం హెూంగ్రౌండ్ చిన్నస్వామి స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది ఆర్సీబీ. అయితే ఈ మ్యాచ్‌కి ముందు విరాట్ కోహ్లీని ఓ ఐదు రికార్డులు ఊరిస్తున్నాయి. మరి ఆ రికార్డులు ఏంటి? వాటిని ఈ మ్యాచ్‌లోనే కోహ్లీ అందుకుంటాడో లేదో చూడాలి.ఐపీఎల్‌లో ఇప్పటికే అత్యధిక పరుగులు చేసి ప్లేయర్‌గా విరాట్ కోహ్లీ పేరిట అద్భుతమైన రికార్డ్ ఉంది. అయితే.. ఈ రికార్డులోనే మరో మైలురాయిని కోహ్లీ అందుకునేందుకు దగ్గర్లో ఉన్నాడు. ఐపీఎల్ 8500 పరుగులకు విరాట్ కోహ్లీ 53 పరుగుల దూరంలో ఉన్నాడు. సీఎస్‌కే మ్యాచ్‌లో 53 రన్స్ చేస్తే.. ఐపీఎల్ చరిత్రలో 8500 రన్స్ ఏకైక ప్లేయర్‌గా నిలుస్తాడు.అలాగే ఇండియాలో టీ20 క్రికెట్ ఆడుతూ.. 9500 పరుగులు మైలురాయిని అందుకోవడానికి విరాట్ కేవలం 10 పరుగులు దూరంలో ఉన్నాడు. టీ20ల్లో 9500(ఇండియాలో ఆడిన మ్యాచ్‌లు, ఐపీఎల్ అంతర్జాతీయ మ్యాచ్‌లు కలుపుకొని) కచ్చితంగా ఈ మ్యాచ్‌తోనే సాధిస్తాడని క్రికెట్ అభిమానులు భావిస్తున్నాఇక ఐపీఎల్ మరో క్రేజీ రికార్డుకు కోహ్లీ అతి చేరువగా వచ్చేశాడు. ఆ రికార్డ్ ఏంటంటే.. ఫోర్లే. ఐపీఎల్ కోహ్లీ ఇప్పటి వరకు 744 ఫోర్లు బాదేశాడు. 750 మైల్ స్టోన్ చేరుకోవడానికి కేవలం 6 ఫోర్లు దూరంలోనే ఉన్నాడ. ఫోర్లు ఎక్కువగా కొట్టే కోహ్లీ.. ఈ మ్యాచ్‌లో ఆ రికార్డ్ అందుకోవాలని అంతా ఆశిస్తున్నారు.ఫోర్లే కాదు.. సిక్సర్ల విషయంలో కూడా విరాట్ కోహ్లీ ఒక సూపర్ రికార్డ్‌ను అందుకోవడానికి రెడీగా ఉన్నాడు. ఒక్క సిక్స్ కొడితే చాలు.. ఆర్సీబీ తరఫున 300 సిక్సర్లు కొట్టినే ప్లేయర్‌గా కోహ్లీ పేరు చరిత్రలో నిలిచిపోతుంది. ఇప్పటి వరకు ఆర్సీబీ తరఫున కోహ్లీ 299 సిక్సులు(ఐపీఎల్, ఛాంపియన్స్ లీగ్ టీ20 కలుపుకొని) బాదేశాడు.అలాగే చెన్నై సూపర్ కింగ్స్‌పై కూడా విరాట్ కోహ్లీ అద్భుతమైన రికార్డ్ ఉంది. ఐపీఎల్‌లో సీఎస్‌కేపై 50 సిక్సర్లకు విరాట్ కోహ్లీ 7 సిక్స్‌ల దూరంలో ఉన్నాడు. ఈ సీజన్‌లో సీఎస్‌కేతో ఇదే చివరి మ్యాచ్ కావడంతో.. ఆ 7 సిక్సులు కొట్టేస్తే.. సీఎస్‌కే సిక్సర్ల హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని.. అరుదైన రికార్డ్ సాధిస్తాడ. మరి ఈ రికార్డుల్లో ఎన్ని అందుకుంటాడో చూడాలి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..